



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 09-10-2020 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 27 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# తరగని ఆస్తి చదువు ఒక్కటే

**నవంబర్ 2 లోగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 44.32 లక్షల మంది విద్యార్థులకు విద్యాకానుక కిట్లు అందిస్తాం**

**జగనన్న విద్యాకానుక పథకాన్ని ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్**







కృష్ణా జిల్లా పునాదిపాడు హైస్కూల్లో జరిగిన జగనన్న విద్యాకానుక పథకం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు


కృష్ణా జిల్లా: ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక్క విద్యకే ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో 'జగనన్న విద్యాకానుక' పథకాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడే పరిస్థితి మన పేద పిల్లలకు రావాలన్నారు. చదువే విద్యార్థులకు ఒక శక్తి అని పేర్కొన్నారు. పిల్లలను గొప్పగా చదివించాలనే తల్లిదండ్రులు భావిస్తారు. స్కూళ్లలో డ్రాప్ అవుట్స్‌పై గత ప్రభుత్వం ఆలోచించలేదు. ఇంగ్లీషు మీడియం చదవాలంటే ఆర్థిక భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. పేదలకు మంచి విద్యాప్రమాణాలు అందించాలనే అంగన్‌వాడి నుంచి ఉన్నతవిద్య వరకు విప్లవాత్మక మార్పులు చేపట్టాం. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లల్లో రూపురేఖలు మారుస్తున్నాం. బడికి వెళ్లే పిల్లలకు పౌష్టికాహారం

తరువాయి 4లో..

## డిసెంబర్, జనవరి నెలల నాటికి సూచించిన విధంగా

# పనులు పూర్తి చేయాలి

**స్మార్ట్ సిటీ పనులు పరిశీలించిన మున్సిపల్ శాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ**



విశాఖపట్నం : జివిఎంసి స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న వివిధ పనులను ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖామాత్యులు బొత్సా సత్యనారాయణ, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో కలసి పరిశీలించారు. కాపులుప్పాడ డంపింగ్ యార్డులో జిందాల్ కంపనీ చేపట్టిన చెత్త నుండి విద్యుత్ తాయారుచేసే ప్రాజెక్టు పనులను పరిశీలించారు. పనులు డిశంబర్ నెలాఖరకు త్వరితగతిన పూర్తిచేయాలని కంపనీ ప్రతినిధులకు సూచించారు. పర్యటనకు గుర్తింపుగా ఆ ప్రాంతంలో మొక్క నాటారు. తదుపరి ఎం.వి.పి. కాలనీలో ఏ.ఎస్.రాజా గ్రౌండ్స్ లో నిర్మాణం లో ఉన్న స్మార్ట్ సిటీ పథకంతో నిర్మిస్తున్న ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనా పనులు, ఉడా పార్కులో చేపట్టిన ఆధునీకరణ పనులు, పాత మున్సిపల్ కార్యాలయం, టౌన్ హాలు ఆధునీకరణ పనులు పరిశీలించారు. ఈ పనులన్నింటిని కూడా డిశంబర్, జనవరి నెలల నాటికి సూచించిన విదంగా పనులు పూర్తీ చేయాలని స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ఇంజినీరులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి కమిషనర్ డా.జి.సృజనతో పాటు ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు,

తరువాయి 2లో..

## దసరా ఉత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం



వార్త 8లో




# స్వగ్రామం నుంచే సాఫ్ట్‌వేర్ మోడల్‌గా ఏపీ

**హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్ రోష్నితో మేకపాటి వీడియో కాన్ఫరెన్స్**

**ఐటీ హబ్, స్కిల్ యూనివర్శిటీలో తోడ్పాటునందించాలని విజ్ఞప్తి**



అమరావతి : 'స్వగ్రామం నుంచే సాఫ్ట్‌వేర్' విధులు నిర్వర్తించే వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టనున్నట్లు ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వెల్లడించారు. స్టార్టప్‌లకు ఏపీ చిరునామాగా మారనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గురువారం ప్రఖ్యాత ఐటీ కంపెనీ 'హెచ్సీఎల్ టెక్నాలజీస్' చైర్‌పర్సన్ రోష్ని నాడర్ మల్హోత్రాతో మంత్రి మేకపాటి ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్‌మోహన్‌రెడ్డి ఆలోచన ప్రకారం విశాఖపట్నంలో అత్యున్నత స్థాయి నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఐటీ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి మేకపాటి పేర్కొన్నారు. ఐటీ వృద్ధితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తరహా అత్యాధునిక కోర్సులకు చిరునామాగా ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్శిటీలో

తరువాయి 2లో..

## కేంద్రమంత్రి రాంవిలాస్ పాసవాన్ కన్నుమూత



దిల్లీ: ఎల్జేపీ అధినేత, కేంద్రమంత్రి రాంవిలాస్ పాసవాన్ (74) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన గురువారం తుదిశ్వాస విడిచారు. కొద్ది రోజుల క్రితమే ఆయనకు దిల్లీలోని ఓ ఆస్పత్రిలో గుండె శస్త్రచికిత్స జరిగింది. రాం విలాస్ పాసవాన్ మరణ వార్తను ఆయన తనయుడు, ఎల్జేపీ అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ ట్విటర్‌లో ప్రకటించారు. లోక్‌జన్‌శక్తి పార్టీ (ఎల్జేపీ) వ్యవస్థాపకుడైన పాసవాన్.. ఎనిమిదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బిహార్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మోదీ కేబినెట్‌లో కేంద్రమంత్రిగా కొనసాగుతున్నారు.

1946 జులై 5న బిహార్‌లోని ఖగారియా జిల్లా షాహర్‌బన్నీలో ఓ దళిత కుటుంబంలో జన్మించిన పాసవాన్ కోసి కళాశాలలో డిగ్రీ చేశారు. అనంతరం పాట్నా వర్సిటీలో పీజీ చేశారు. 1969లో ఆయన డీఎస్పీగా ఎంపికయ్యారు. అనంతరం 1969లో తొలిసారి సంయుక్త సోషలిస్ట్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్‌లో దళిత నేతగా గొప్ప గుర్తింపు పొందారు.

## సీఎం జగన్‌పై ఉన్నవన్నీ
# కుట్రపూరితమైన కేసులే..
### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు



తాడేపల్లి: టీడీపీ నేతలు పిచ్చి కుక్క కరిచినట్లు మాట్లాడుతున్నారని వైఎస్సా ర్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు మండి పడ్డారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యా లయంలో మీడియా సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్రా భివృద్ధి కోసమే ప్రధాని మోదీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలిశారని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత ఎజెండా కోసం కలిశారని టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. "10 ఏళ్ల రాజధానిగా హైదరాబాద్ ఉన్నా.. ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు భయపడి ఏపీకి పారిపోయారు. కేసుల గురించి సీఎం జగన్ భయపడరు. కేసులు మమ్మల్ని ఏమీ చేయలేవు. సీఎం జగన్‌పై ఉన్నవన్నీ కుట్రపూరితమైన కేసులే. ఆ విషయాన్ని ప్రజలు గమనించారు.151 సీట్లతో సీఎం జగన్‌ను అఖండ మెజార్టీతో గెలిపించారు. చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించారు. చీకట్లో చిదంబరాన్ని కలిసిన చరిత్ర చంద్రబాబుదే. రాష్ట్ర ప్రయోజనాలే సీఎం జగన్‌కు ముఖ్యం. కేంద్ర పదవులు మాకు అవసరం లేదు. చంద్రబాబు మారకుంటే మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారని" ఆయన దుయ్యబట్టారు. తప్పుడు కథనంలో అసలు జర్నలిజం విలువలు ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. ప్రధానికి ఎవరైనా కోర్టులపై ఫిర్యాదు చేస్తారా. ప్రధాని బల్ల కింద .

ప్రధాని, కేంద్ర మంత్రులను సీఎం జగన్ కలిసినప్పుడల్లా విషప్రచారం చేస్తోందని అంబటి నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రయోజనాలే సీఎం జగన్‌కు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## కోవిడ్-19 నిబంధనలపై కృష్ణ కళాశాలలో ప్రతిజ్ఞ




మద్దిలపాలెం : డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కోవిడ్ 19 నుండి రక్షణ మరియు సమాజంలో ప్రజలకు అవగాహన గురించి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతిజ్ఞ నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ నిర్వహించారు .ఇందులో భాగంగా మాస్క్ ప్రాధాన్యత , సామాజిక దూరం నిర్వహించాల్సిన ఆవశ్యకత , చేతులు సబ్బుతో కడగవలసిన ఆవశ్యకతను గురించి ప్రజలందరికీ తెలియ చేయాలని చెప్పే ప్రతిజ్ఞ ను ప్రతివిద్యార్థి ప్రజలకు చైతన్య పరచాలని కృష్ణ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. ఉమామహేశ్వరరావు , డా. సి హెచ్ విష్ణు మూర్తి , డా వి . రత్నభారతి , డాక్టర్ వి.సుధీర్ సూచించారు . కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించారు .ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

### డిసెంబర్, జనవరి నెలల నాటికి సూచించిన విధంగా పనులు పూర్తిచేయాలి



పర్యవేక్షక ఇంజినీర్లు కె.వి.ఎన్. రవి, వినయకుమార్ ఇతర ఇంజినీరింగు అధికారులు పాల్గొన్నారు.

## స్వగ్రామం నుంచే సాఫ్ట్‌వేర్ మోడల్‌గా ఏపీ

తోడ్పాటునందించాలని మంత్రి కోరడంతో హెచ్‌సీఎల్ చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించడమే కాక ఆసక్తి చూపారు. ఇతర రాష్ట్రాలలో స్టార్టప్‌ల ఏర్పాటు ఖర్చుతో కూడుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రకాలుగా అంకురాల ఏర్పాటుకు అనుకూలమని మంత్రి మేకపాటి పేర్కొన్నారు. ఏపీలో చాలా తక్కువ ఖర్చుకే హబ్‌ల ఏర్పాటుకు అవసరమైన భూములు, ప్రతిభగల యువత పుష్కలంగా ఉందన్నారు. ప్రస్తుతం హెచ్‌సీఎల్ సంస్థ చేపడుతున్న 'టెక్ బీ' కార్యక్రమం ద్వారా ఇంటర్ చదివిన యువతకు 18 ఏళ్లు నిండేసరికే ఉద్యోగాలు పొందేలా వివిధ కోర్సులు నేర్పడం, శిక్షణ అందించడం, ప్లేస్ మెంట్ల ద్వారా ఉద్యోగాలివ్వడం వంటి అంశాలను మంత్రి మేకపాటికి ఛైర్ పర్సన్ రోష్ని వివరించారు.

పదవతరగతి పూర్తి చేసిన బాలికలకు కూడా ఇదే తరహా కార్యక్రమం ద్వారా స్వశక్తితో నిలిచేలా చేయడానికి యత్నిస్తున్న హెచ్‌సీఎల్‌ను మంత్రి మేకపాటి అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హెచ్సీఎల్ కార్పొరేషన్ సీఈవో శివశంకర్ కూడా పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి బాధితులకు అండగా నాగోతి శివాజీ



మధురవాడ : తలసేమియా వ్యాధి బాధితులకు అండగా నిలిచేందుకు మరో ముందడుగు వేశారు టీడీపీ నేతలు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పులిపుమేరకు తలసేమియా బాధితుల కోసం విశాఖలో మెగా రక్త దాన శిబిరంను ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా విశాఖ జిల్లా తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ నాగోతి శివాజీ ఆధ్వర్యంలో మధురవాడ ప్రాంతం నుంచి అయన వెంట సుమారు 25 మంది యువకులు పాల్గొని రక్తదానం చేసారు, ఈ సందర్భంగా నాగోతి శివాజీ మాట్లాడుతూ ఎంత అభివృద్ధి చెందినా రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదు కాబట్టి, తోటి ప్రాణాలను కాపాడడానికి మనకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం రక్త దానం మాత్రమే అని తెలుపుతూ ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి, ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోతి శివాజీ, టీడీపీ కార్యకర్తలు శివాజీ మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రైవాడ నీరు విడుదల

దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం నుంచి నీరు విడుదల కొనసాగుతుంది. జలాశయం అత్యధిక నీటిమట్టం 114.00 మీటర్లు కాగా గురువారం నాటికీ 113.32 మీటర్లకు చేరి నిలకడగా ఉంది. ప్రస్తుతం జలాశయంలోకి 895 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. అయితే ఎడమ కాలువ ద్వారా సాగునీటికి 100 క్యూసెక్కులు, జీవీఎంసీకి 50 క్యూసెక్కులు నీరు విడుదల అవుతుంది. అదే విధంగా జలాశయం స్పిల్ వే గేటు ద్వారా 375 క్యూసెక్కుల నీరు శారదా నదిలోకి వదులుతున్నట్లు జలాశయం అధికారులు తెలిపారు.

## విద్యార్థుల బతుకుల్లో మార్పు

శ్రీకాకుళం : రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా నాడు నేడు కార్యక్రమంతో విద్యార్థుల జీవితాలు మారబోతున్నట్లు సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు వెల్లడించారు. జగనన్న విద్యాకానుక ప్రారంభ కార్యక్రమం గురువారం ఉదయం స్థానిక యన్.టి.ఆర్. నగరపాలక ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి జె.సి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక ( స్టూడెంట్ కిట్ల )ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రుల సంపాదనలో 70 శాతం విద్య, వైద్యానికే ఖర్చుచేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు.

## మందుగుండు సామగ్రి విక్రయదారులు తప్పక నిబంధనలు పాటించాలి



కంచరపాలెం : నవంబర్ 14 వ తేది దీపావళి వేడుకలను పురస్కరించుకొని మందుగుండు సామగ్రి విక్రయదారులు మందుగుండు సామగ్రి అమ్మకానికి సంబందించి తప్పక నిబందనలు పాటించాలని నగర పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు మందుగుండు సామగ్రి తాత్కాలిక విక్రయాలకు సంబందించి దరఖాస్తు చేకునే విక్రయదారులకు కొన్ని సూచనలు చేసారు .

1. మందుగుండు షాపులను అగ్ని ప్రమాదములకు అవకాశం లేని సామగ్రితో నిర్మించి అన్ని వైపుల

మూయబడిన బిల్డింగు లో నిల్వ చేయాలని అలాగే ఇతర వ్యక్తులు ప్రవేశంనకు అవకాశం ఉండరాదని అన్నారు .

2. షాపుకు షాపుకు మద్య దూరం 3 మీటర్ల ఉండేటట్లు షాపులను తాత్కాలిక షాపులుగా

నిర్మించాలని .

3. షాపుకు ఎదురుగా మరోక షాపును నిర్మించరాదని .

4. నూనెతో వెలిగి దీపములు గాని , గ్యాస్ లైట్స్ గాని , దీపం బుడ్లు గాని వాడరాదని , ప్రతి షాపు

నందు పక్కా ఎలక్ట్రికల్ వైరింగ్ తో స్విచ్ బోర్డును అమర్చి ,వాటికి మెయిన్ స్విచ్ ను అమర్చాలని సూచించారు .

5. షాపునకు 50 మీటర్ల పరిధి లోపలి ఎటువంటి మందుగుండు సామానులు వెలిగించ రాదని .

6. ఒక నిర్దేశించిన ప్రదేశములో 50 షాపులకు మించి అనుమతించబడదని స్పష్టం చేసారు ,

7. ప్రతీ షాపు వద్ద ఇసుక నింపిన బస్తాలు , 200 లీటర్ల నీళ్ళతో నిండిన డ్రమ్ములు ఏర్పాటు చేసి

నీళ్ళతోను మరియు ఇసుకతోనూ నిండిన బకెట్లు వ్రేలాడతీయలని తెలిపారు .

8. మందుగుండు సామాన్ల షాపు యొక్క తాత్కాలిక లైసెన్సు కొరకు సంబందిత సహయ పోలీస్ కమీషనర్ ఏసీపీ వారి కార్యాలయంలో పాఠం- AE 5 తో పాటు జీవీఎంసీ , అగ్నిమాపక అదికారి , ఎలక్ట్రిసిటీ అధికారులు మరియు స్థల యజమాని వార్ల యొక్క "ఎన్ .ఓ .సి " స్థలం

యొక్క ప్లాన్ తో పాటు రు .500 / ట్రజరీ లో చెల్లించిన చలానాతో 25-10-2020 లోపు

సంప్రదించాలని తెలియజేసారు .

9. తే25-10-2020ది తరువాత మందుగుండు సామానుల షాపుల యొక్క తాత్కాలిక లైసెన్సులకు

దరఖాస్తులు అనుమతించబడవని పేర్కొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత
### - పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళా



ములగాడ : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత నిస్తుందని, కార్పొరేట్ సంస్థలకు ధీటుగా విద్యా భోదనలందించి రాష్ట్ర పిల్లలను ఉన్నతశిఖరాలకు చేరుకునేలా ముఖ్యమంత్రి జగన్ పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారని విశాఖ పశ్చిమ వైకాపా కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ స్పష్టంచేశారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్య కానుక కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు మూడు జతల యూనిఫాం, టెస్ట్ బుక్ లో, వర్క్ బుక్స్ , బెల్ట్, స్కూల్ బ్యాగ్, రెండు జతల సాక్షులు, ఒక జత షూ, 3 మాస్కులను అందజేశారు. శ్రీహరిపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మళ్ళా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న విద్య కానుక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదన్నారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ జగనన్న విద్య కానుకను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారని మూడు జతల యూనిఫాం, టెస్ట్ బుక్ లో, వర్క్ బుక్స్ , బెల్ట్, స్కూల్ బ్యాగ్, రెండు జతల సాక్షులు, ఒక జత షూ, 3 మాస్కులను మొదటి తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థులు ఈ కానుక అందజేయమని ఆదేశాలు జారీ చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలు కోసం అమ్మ ఒడి జగనన్న గోరుముద్ద, పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం చదివే విధంగా గవర్నమెంట్ స్కూల్ లో పెట్టడం , మధ్యాహ్నం పూట భోజనం పెట్టే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పిల్లా కన్నబాబు, తొనంగి రమణి, విద్యార్థులు, తల్లిదండ్రులు, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి గాంధీ విగ్రహం ముందు నిరసనలు

విశాఖపట్నం : అల్లిపురం మహాత్మాగాంధీ మార్కెట్లో రోజువారీ ఆశీలు వసూళ్లు రద్దు చేయాలని అల్లిపురం మహాత్మాగాంధీ మార్కెట్ చిరు వ్యాపారస్తుల సంఘం (ఏఐటీయూసీ) గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె రెహమాన్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ లు మాట్లాడుతూ అల్లిపురం మహాత్మాగాంధీ మార్కెట్లో గత 80 సంవత్సరాలుగా వందలాది కుటుంబాలు వ్యాపారాలు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారని, వీరి నుండీ జీవీఎంసీ యంత్రాంగం శాశ్విత షాపుల నిర్మాణం నిమిత్తం డీ డీ ల రూపంలో డబ్బులు వసూలు చేశారని, నాటి అంగీకారం ప్రకారం జీవితాంతం ఎలాంటి ఆశీలు చెలించనవసరం లేదని తెలిపారని నేడు నాటి నిర్ణయాన్ని కాదని మళ్ళీ ఆశీలు వసూలు చేయాలన్న ప్రతిపాదన సరైంది కాదని విమర్శించారు. కరోనా సందర్భంగా నెలకు 10వేల రూపాయలు చొప్పున 6 నెలల జీవన భృతి కల్పించాలని, వ్యాపారస్తులకు వ్యాపార ఆర్థిక భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులకు ఎలాంటి రుసుములు లేకుండా ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, మల్ల ఎంకయ్యమ్మ, పొట్టి సత్యమ్మ,సీపీఐ, ఏఐటీయూసీ నేతలు ఎమ్ పైడిరాజు,టి వి రావు, కాసుబాబు, నందన్న, సింహాద్రి, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వరంలాంటిది 'జగనన్న విద్యాకానుక'
### -సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం: రాష్ట్రంలోని పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ఓ వరం లాంటిదని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. విశాఖ నగరంలోని మధురానగర్ లోని మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ,హైస్కూల్ లో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో పాల్గొన్న సీతారాం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టి.రమణ, బి.దేముడు బాబు ల చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు,స్కూల్ బ్యాగ్ లు,పాఠ్యపుస్తకాలు,నోట్స్ పుస్తకాలు, బూట్లు, సాక్సులు,బెల్ట్ లతో కలిపి ఉన్న కిట్లను అందజేసారు.

ఈ సందర్భంగా గొండు సీతారాం విద్యార్థులు,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలోను అమలులో లేని ఈ విద్యా కానుక అమలు కేవలం మన రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ఎ యిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నేటి నుండి అమలు చేస్తుండడం అభినందనీయమని అన్నారు .ఈ పథకం అమలుకు దాదాపు 650 కోట్లు రూపాయలు వెచ్చించి 43 లక్షల మంది విద్యార్థులు లబ్ది పొందేలా రూపకల్పన చేశారని ఇది దేశంలో హ్యాట్రిక్ సాధించే పథకం అన్నారు,విశాఖ జిల్లా లో మొత్తం అన్ని మండలాల్లో కలిపి 3,17,202 మంది విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండబోతోందని అన్నారు.

మధురానగర్ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టి.రమణ, బి.దేముడు బాబులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో బాలల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని వాటిలో జగనన్న విద్యాకానుక బృహత్తరమైన పథకంగా అభివర్ణించారు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు అందిపుచ్చుకొని రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన విద్యా రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు

ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు ఆర్.ఉమామహేశ్వరి, భ్రమరాంబ, వి.గోవిందరావు, బి.ఎల్.ఎన్ . స్వామి, పూర్ణిమ, కిరనోదయ, రమ,చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



*కరోనా సమయంలో కూడా.. ఏజ్ కేర్ ఫౌండేషన్ వృద్ధుల కోసం ప్రత్యేకంగా వైద్య సేవలు అందిస్తోంది. విశాఖ, వన్టౌన్, వాడవీధిలో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో కరోనా నిబంధనలు పాటిస్తూ వృద్ధులు, నిరుపేదల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి, నెల రోజులకు సరిపడ మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఫౌండేషన్ వైద్య సిబ్బంది సందీప్, శ్యామల, నీలిమ, భాస్కరరావు, వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, వాసుపల్లి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.*

# జగనన్న విద్యాకానుక ప్రారంభించిన ఎమ్మెల్యే అధీప్‌రాజు



సబ్బవరం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు పాల్గొని ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న విద్యా కానుక, (మూడు జతలు యూనిఫామ్ , ఒక జత బూట్లు, రెండు జతలు సాక్సులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్కు, బెల్టు, ఒక బ్యాగు) కిట్లను సబ్బవరం మండలంలో 4385 విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేశారన్నారు. విద్యార్థులు చదువులు కోసం విద్యాదీవెన, విద్య వసతి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేనిది జగనన్న ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఐదు సంవ త్సరాలకి 75000 అంద జేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ నాయుడు, ఎంఈఓ గంగరాజు, ప్రధానో పాధ్యాయుడు అప్పలరాజు, జిల్లా విఆర్వో సంఘ అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధ రామకాసు, సబ్బవరపు ముత్యాలనాయుడు సబ్బవరపు నారాయణ మూర్తి, తుంపాల అప్పారావు గొర్లి అచ్చెన్నాయుడు, గొంప దేముడు, బి.రామునాయుడు, వడ్డాది అప్పలరాజు, డి.శ్రీను, సబ్బవరపు సత్యనారాయణ బుజ్జి, సబ్బవరపు నాగభూషణం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో

# రక్తదానం చేసిన 20మంది యువకులు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ నాయకులు, హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణ పిలుపు మేరక ,గురువారం రామనగర్ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో 1 నుండి 30 వార్డులు వరకు రక్తదాన శిబిరంలో 27వ ( పాత 15వ) వార్డ్ తరపున సుమారు 20 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రక్తదానం చేసిన యువకులను మాజీమంత్రులు అయ్యన్న పాత్రుడు, బండారు సత్యనారాయణ మూర్తి, నాయకులు వి.పట్టాభిరాం, పీలా శ్రీనివాస్ వార్డ్ యువకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి గొలగాని వీరారావు బుజ్జి, వార్డ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి శివప్రసాద్, రెడ్డి, ఒమ్మి జగన్, వెంకన్న, ఆశిష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మహర్ధశ

డిసిసిబి ఛైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ)



అచ్యుతాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మహర్దశ వచ్చిందని వైసిపి నాయకులు, డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన చేతులు మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లను అంద జేశారు. ఈ సందర్భంగా సుకుమార్ వర్మ మాట్లాడుతూ నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొ రేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులు చదువుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవడి, జగనన్న విద్యాకానుక వంటి పథకాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, ఎంఈఓ సి ఆర్ కె దేవరాయల్, వైసిపి నాయకులు కోన బుజ్జి, యలమంచిలి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్మాల కుమార్, పిన్నంరాజు వాసు, రావి శోభన్‌బాబు, హెచ్ ఎం విజయ, ఉపాధ్యాయులు మోటూరు త్రినాథస్వామి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంగోత్రి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత





కంచరపాలెం : వర్షాలు కారణంగా ఇంటి గోడ కూలి మూడేళ్ల బాలిక దురదృష్టవశాత్తు మరణించడం బాధాకరమని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ అన్నారు. మూడు రోజుల క్రితం 50వ వార్డు పరిధిలో గల సాయిరాంనగర్ ప్రాంతంలో అకాల వర్షాలు కారణంగా ప్రమాద వశాత్తు మృతి చెందిన బాలిక గంగోత్రి కుటుంబాన్ని సనపల వరప్రసాద్ గురువారం నాడు పరామర్శించారు.

ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించి,బాలిక మరణం తన మనసును కలచి వేసిందని అన్నారు.ప్రమాదం పై స్పందించి ఆయన అతని సొంత నిధులు నుంచి 10వేలు రూపాయలు అతని చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేసి వారి కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చిన అతనిని సంప్రదించమని భరోసా కల్పించారు.తదనంతరం కొండవాలు ప్రాంతాన్ని పర్యటించి రానున్న కాలం వర్షాలు పడేందుకు అను వుగా ఉనందున అకాల వర్షాలకు కొండ వాలు ప్రాంతపు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో సనపల రామచంద్రరావు, కంచరాణ. వరదరాజు, సనపల. అప్పలస్వామి, నాగన్న, అజయ్, గడ్డవలస లోకేష్, మదన్, సనపల. భానుప్రకాష్, గోపాల్, శేఖర్, రామారావు, గౌరి, శ్రీను, కుర్మారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానికులు శంకర్, రవి, రాంబాబు తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక పంపిణీ



చోడవరంలో జగనన్న విద్యా కానుక సామాగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్

చోడవరం : చోడవరం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ స్కూల్) తో పాటు మండలంలోని లక్ష్మీ పురం తదితర గ్రామాల్లో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కార్య క్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. చోడవరం మెయిన్ స్కూల్ లో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు జయదేవ్, ఎంఈఓ అచ్యుతరావు ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు విద్యా కానుక సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మారిశెట్టి శ్రీకాంత్, ఉప్పల బాబు, జగన్, గుమ్మడి శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి, పోతల శ్రీను, ఇన్చార్జి ఉపాధ్యాయులు పి సి హెచ్ దొర, పి వి రమని, లక్ష్మి, సి ఆర్ పి కే వి ఎన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్ చేతుల మీదగా జగనన్న విద్యా కానుక సామగ్రి పంపిణీ చేశారు. ఎంఈఓ తో పాటు ప్రధానోపాధ్యాయులు వాసు దేవరావు, మాజీ సర్పంచ్ గణపతి నాయుడు, సంద్రాన వీరన్న, భూతనాథ రామారావు, సిరిసిల్ల శ్రీనివాస రావు, వరహాల నాయుడు, వైసిపి నాయకులు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. గజపతినగరం ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు చేతుల మీదగా జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు.

# ఐఎన్‌టిఎస్‌ఓలో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



విశాఖపట్నం : ఫిబ్రవరిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియడ్‌లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ భానుగణేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్, గణితం, ఇంగ్లీష్, జనరల్ నాలెజ్జ్ మొదలగు అంశాలపై పరీక్ష నిర్వహించగా, తమ పాఠశాల తరపున మొత్తం '120' మంది విద్యార్థులు పతకాలను, ప్రశంసా పత్రాలను పొందారని తెలిపారు. తమ విద్యార్థులు భవిష్యత్‌లో ఎటువంటి పోటీ పరీక్షలనైనా ఎదుర్కొని, విజయం సాధించే విధంగా తమ సంస్థలలో విద్యాబోధన, తర్ఫీదు ఉంటుందని తెలియజేశారు. ఈ పోటీ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు '92' బంగారు పతకాలు, '1' ల్యాప్‌లాప్, '1' ట్యాబ్, '6' సైంటిఫిక్ కాలుక్యులేటర్లు, '9' జ్యామెట్రీ బాక్సులు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఎజియం.సురేష్, ఆర్ఊ ఆశిబాబు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నాణ్యమైన విత్తనంతోనే అధిక దిగుబడి

ఏడీఆర్ భరతలక్ష్మి

అనకాపల్లి : అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన విత్తనం వాడాలని పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టరు ఎం.భరతలక్ష్మి సూచించారు. పరిశోధన కేంద్రం ఆవరణలో విత్తన దినోత్సవం నిర్వహించారు. జిల్లాలో ఎంపిక చేసిన 30 మంది రైతులు ఇందులో పాల్గొన్నారు. పరిశోధన స్థానంలో రూపొందించిన నూతన చెరకు రకాల విత్తనాలను రైతులకు ఉచితంగా అందజేశారు. విత్తనోత్పత్తి చేస్తు ఆదర్శంగా నిలుస్తున్న రైతులు సత్యనారాయణ, రాజా, ఆదినారాయణ, కన్నంనాయుడులను సత్కరించారు.

# జగనన్న విద్యాకానుక విద్యార్థులకు వరం



మాట్లాడుతున్న భూపతిరాజు సుజాత

గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న విద్య కానుక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని 73వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి భూపతి రాజు సుజాత అన్నారు. జీవీఎంసీ 73 వ వార్డు, వినాయక నగర్ . మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ హెచ్ఎం కొండపల్లి కనకరత్నం ఆధ్వర్యంలో...

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా వైసిపి 73 వ వార్డు అభ్యర్థిని భూపతిరాజు సుజాత పాల్గొని ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా భూపతి రాజు సుజాత మాట్లాడుతూ...

రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ జగనన్న విద్య కానుక ఈ రోజు ప్రారంభించారని మూడు జతల యూనిఫాం, టెక్స్ట్ బుక్‌లో, వర్క్ బుక్స్ , బెల్ట్, స్కూల్ బ్యాగ్, రెండు జతల సాక్షులు, ఒక జత షూ, 3 మాస్కులు, కూడా ప్రతి విద్యార్థి విద్యార్థులకు మొదటి తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థులు ఈ కానుక అందజేయమని ఆదేశాలు జారీ చేశారన్నారు.

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలు కోసం అమ్మ ఒడి జగనన్న గోరుముద్ద, పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం చదివే విధంగా చర్యలు గవర్నమెంట్ స్కూల్ లో పెట్టడం మధ్యాహ్నం పూట భోజనం పెట్టే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గొంతిన చిన్న అప్పారావు, గణపతి రావు, కమల్, పూర్ణిమ, కిరణ్, జాగరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల పై దుష్ప్రచారాన్ని మేము ఖండిస్తున్నాం

\- క్రైస్తవ జిల్లా అధ్యక్షుడు జాన్‌పాల్



సబ్బవరం: క్రైస్తవుల పై దుష్ప్రచారాన్ని ఖండించాలి అని ఆలిండియా క్రైస్తవ జిల్లా అధ్యక్షుడు జాన్ పాల్ అన్నారు. మండల కేంద్రంలోని విలేకరులు కాలనీ దరి గురువారం విలేకరుల సమా వేశంలో కె.జాన్‌పాల్ మాట్లాడుతూ ఇటీవలి గాజువాక పెద గంట్యాడ వాంబే కాలనీ లో జరిగిన ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. మతాన్ని రెచ్చగొట్టడం సమంజసం కాదని, ఏ కులం లో ఏ మతం లో జరిగిన ఇలాంటి దుష్ప్రచారాలు ను ఖండించాలి అని అన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా మేము వ్యతిరేకించం అని అన్నారు. కె నానిబాబు పాస్టర్ క్రైస్తవడు గా జిల్లాలో ఎక్కడ రిజిస్టర్ కాలేదని అన్నారు. అతను క్రిస్టియన్ కాదుఅని అన్నారు. క్రైస్తవుల పై వ్యతిరేక శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని క్రైస్తవులంతా ఖండిస్తున్నాం. పాస్టర్ లో ఆధ్యాత్మిక కార్యక్రమాల తప్ప వేరే కార్యక్రమాల్లో సమావేశంలో పాల్గొరని అన్నారు.కే నానిబాబు క్రైస్తవ ముసుగులో పాస్టర్ గా చెప్పుకుని మా మతానికి చెడ్డపేరు తీస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కె.జేమ్స్, వై.జార్జ బాబు, ఎం.మాణిక్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సమయోచిత వ్యూహకర్త

దక్కన్ పీఠభూమిలోని నడిగడ్డ ప్రాంతం ముద్దుబిడ్డ పాములపర్తి వేంకట నరసింహారావు. వెనుకబడిన ప్రాంతంగా చెప్పుకోబడే తెలంగాణ నుంచి వచ్చిన అనర్ఘరత్నం. ఉత్తరాది వారి ఆధిపత్యంలో కొనసాగుతున్న కేంద్ర రాజకీయాల్లో, జాతీయపార్టీల్లో దక్షిణాది నాయకులు ప్రధానమంత్రి స్థాయికి ఎదగడం అరుదైన విషయం.

ఏడున్నర దశాబ్దాలకు దగ్గరున్న స్వతంత్ర భారత రాజకీయాల్లో దేవెగౌడ కొన్ని నెలల తాత్కాలిక ప్రధానమంత్రిత్వం తప్ప దక్షిణాదికి తగిన ప్రాతినిధ్యం లభించలేదు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రధాని పగ్గాలు చేపట్టి ఐదేండ్లు సమర్థ పాలననిచ్చి దక్షిణాది నాయకత్వ పటిమను దేశానికే కాదు ప్రపంచానికే చాటిచెప్పిన చాణక్య రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు. ఆ విశిష్ట నేత, ఈ నేల ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు శతజయంతి (2020-21) ఉత్సవాలను ప్రభుత్వం ఏడాది పొడువునా జరుపుతుండటం ఆయనకు ఇస్తున్న సముచిత గౌరవం. పీవీకి భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నది. దీనిని సమర్థించే వాళ్లున్నారు. విమర్శిస్తున్న వాళ్లూ ఉన్నారు. ఇది సహజం కూడా.

పీవీ మీదున్న ప్రధాన ఆరోపణల్లో నూతన ఆర్థిక విధానాలకు భారతదేశంలో ద్వారాలు తెరిచాడని. పీవీ ప్రధాని పగ్గాలు చేపట్టే సమయానికి దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. బంగారం నిల్వలను కూడా తాకట్టు పెట్టి అప్పులు తీసుకునే దుస్థితిలో ఉంది. మరో దిక్కు రష్యా సోషలిస్టు కల విఫలమై అమెరికా ఆధిపత్య ఏకధ్రువ ప్రపంచం ఏర్పడే దిశలో ప్రపంచం పయనిస్తున్నది. క్యూబా లాంటి ఒకట్రెండు దేశాలు తప్ప ప్రపంచ దేశాలు గ్లోబలీకరణ ప్రభావం నుంచి తప్పించుకోలేని స్థితి. అలాంటి పరిస్థితుల్లో పీవీ రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా పనిచేసిన ప్రముఖ ఆర్థిక నిపుణుడు మన్మోహన్‌సింగ్‌ను ఆర్థికమంత్రిని చేశారు. నూతన ఆర్థిక విధానాలకు శ్రీకారం చుట్టారు. ఆ రకంగా గ్లోబలైజేషన్‌ను అంగీకరించినట్టే. అది మంచిదా? చెడ్డదా? అనే చర్చ ప్రపంచమంతటా జరిగింది. చదువుల కోసం పశ్చిమ దేశాలకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. భారతదేశం లాంటి కుల సమాజంలో అట్టడుగు బహుజన కులాల వారు కూడా విదేశీ ఉద్యోగాలు పొందారు. ఇంగ్లీష్ మాధ్యమ చదువుల జోరు పెరిగింది. ఇలా చాలామందికి లాభం జరిగిందనే వాదనొక వైపుంటే వృత్తి పనులు దెబ్బతిని వృత్తి కులాల ఆదాయమార్గాలు దెబ్బతిన్నాయన్న వాదన మరో వైపుంది. ఏదేమైనా మొత్తం ప్రపంచాన్నే గ్లోబలైజేషన్ ప్రభావితం చేసింది. చైనా లాంటి కమ్యూనిస్టు దేశం కూడా కన్స్యూమరిజాన్ని ప్రోత్సహించి వ్యాపార సంస్కృతిని ఆహ్వానించిందంటే దాని ప్రభావమేమిటో అర్థమవుతున్నది కదా?

పీవీని నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టినవాడిగా మాత్రమే చూడకూడదు. ఆ విధానాలు కావచ్చు, పీవీ, మన్మోహన్‌సింగ్‌ల ఆర్థిక విధానాల ఆలోచనాసరళి కావచ్చు భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించాయి. దేశ మత, ప్రాంతీయత, దేశీ వస్తువుల ఉపయోగం, రామానందతీర్థ శిష్యరికం, ఖద్దరు లాంటి గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించడం జీర్ణించుకున్న పీవీ ప్రపంచీకరణను, నూతన ఆర్థిక విధానాలను బిగియారా కౌగిలించుకునే స్వభావం ఉన్నవాడు కాదు. దేశ ఆర్థిక దుస్థితిని చూసి వాటిని ప్రయోగాత్మకంగా మాత్ర మే ప్రవేశపెట్టానని అనేక సభల్లో చెప్పారు. నష్టాల్లో నడుస్తున్న పరిశ్రమలను సిక్ యూనిట్స్‌గా ప్రకటించాడు తప్ప ఒక్క కర్మాగారాన్నీ మూసివేయలేదు. ప్రైవేటీకరణ చేయలేదు. జీతాలను ఆపలేదు. కానీ ఆ తర్వాత కేంద్రంలో వచ్చిన ప్రభుత్వం అన్ని కర్మాగారాలను మూసివేసి లక్షల మందిని రోడ్డుపై నిలబెట్టింది. ఎవరి బాధ్యత ఎంతున్నా పీవీ ప్రారంభించిన ఆర్థిక విధానాలే ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా గత పాతికేండ్లకు పైగా కొనసాగుతున్నాయన్నది వాస్తవం. అప్పుడున్న దేశ ఆర్థికస్థితిని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరై ప్రయోగాత్మకంగా మాత్రమే పీవీ నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టాడు తప్ప లక్షల మంది ఉద్యోగాలు తీసివేయడానికి కాదు. ఆ పాపం ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రులదే తప్ప పీవీది కాదు. ఆయనను దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి, గ్లోబల్ మాయ ఆర్థిక విధ్వంసం నుంచి కాపాడినవాడిగా చూడాలే తప్ప గ్లోబలైజేషన్‌ను ఆహ్వానించినవాడుగా కాదు. ఆ సమయంలో పీవీ దేశ ప్రధాని కావడం కాకతాళీయమే. ఆ స్థానంలో ఎవరున్నా గ్లోబలైజేషన్‌పై ప్రతిఘటన ఆ మాత్రంగా కూడా ఉండేది కాదేమో!

పీవీ యాభయ్యేండ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారు. రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి స్థాయివరకు ఎదిగారు. నెహ్రూ కుటుంబంలో ఇందిరాగాంధీకి, రాజీవ్‌గాంధీకి అత్యంత సన్నిహితులు. సలహాదారులు కూడా. కష్టకాలంలో కాంగ్రెస్‌ను ఆదుకొని గట్టెక్కించారు.

# తరగని ఆస్తి చదువు ఒక్కటే



### మొదటి పేజీ తరువాయి

అందించేందుకు గోరుముద్ద పథకం తీసుకొచ్చాం. పేద పిల్లలు గొప్పగా చదవాలని భావించాను. ఒకటి నంచి టెన్త్ వరకు ప్రతి విద్యార్థికి విద్యాకానుక అందిస్తున్నాం. నవంబర్ 2 లోగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 44.32 లక్షల మంది విద్యార్థులకు విద్యాకానుక కిట్లు అందిస్తాం. రూ.650 కోట్ల ఖర్చుతో విద్యాకానుకను అందిస్తున్నాం. కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా మూడ్రోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుంది. ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థి చదువుకోవాలి. ఉద్యోగం ఇచ్చేందుకు ప్రపంచమంతా మన దగ్గరకు రావాలి. ప్రతి విద్యార్థి గొప్పగా చదవాలని ఆశిస్తున్నాం. పేదవాడి తలరాతలు మార్చాలని 8 ప్రధాన పథకాలు అమలు చేస్తున్నాం. అమ్మఒడి పథకం ద్వారా రూ.15 వేలను ప్రతి తల్లి అకౌంట్‌లో వేస్తున్నామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

గర్భిణీ తల్లులు, బిడ్డల కోసం సంపూర్ణ పోషణ పథకం అమలు చేస్తున్నామని, అంగన్‌వాడీలను చదువుల కేంద్రంగా మార్చామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీలను వైఎస్సార్ ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మారుస్తున్నాం. మధ్యాహ్న భోజనం ద్వారా ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.



ఇంజినీరింగ్, మెడికల్ వంటి పెద్ద చదవుల కోసం పూర్తి ఫీజురీయింబర్స్‌తో పాటు హాస్టల్ ఖర్చు కోసం వసతి దీవెన కూడా అందిస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం కంటి వెలుగు అనే కార్యక్రమాన్ని చేపట్టాం. పోటీ ప్రపంచంలో నిలిచి గెలిచేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

పాఠశాలల్లో పిల్లల నమోదును గణనీయంగా పెంచడంతో పాటు, మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 42,34,322 మంది విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి అవసరమైన ఏడు రకాల వస్తువులను ఈ కిట్ల రూపంలో అందించనున్నారు. పిల్లలను బడిలో చేర్చే





సమయంలో ఇబ్బంది పడే పేదింటి అక్కచెల్లెమ్మలకు విముక్తి కలిగించడంతో పాటు, పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లను గణనీయంగా తగ్గిస్తూ, బాలల బంగారు భవిష్యత్తుకుక బాటలు వేయడమే లక్ష్యంగా జగనన్న విద్యా కానుకను ప్రభుత్వం అమలు చేస్తోంది.

రాష్ట్ర వ్యాప్తంగా 42,34,322 మంది విద్యార్థిని, విద్యార్థులకు దాదాపు రూ.650 కోట్ల ఖర్చుతో స్కూల్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. స్కూళ్లు తెరిచే నాటికి పిల్లలు యూనిఫామ్‌లు కుట్టించుకునే విధంగా వారికి ముందుగానే ఈ కిట్లు అందజేస్తున్నారు. ప్రతి విద్యార్థికి స్కూల్ కిట్‌తో పాటు మూడు మాస్కులు అందించనున్నారు. 3.13 కోట్లకు పైగా పాఠ్య పుస్తకాలు, 2.19 కోట్లకు పైగా నోట్ పుస్తకాలు, 1.27 కోట్ల యూనిఫారాలు (క్లాత్), బూట్లు, సాక్సులు, బెల్టు, బాల బాలికలకు వేర్వేరు రంగుల బ్యాగులు ఆయా తరగతులకు తగ్గట్టుగా అందించనున్నారు. యూనిఫామ్ కుట్టు కూలీ మూడు జతలకి రూ.120 చొప్పున తల్లుల అకౌంట్‌కే నేరుగా జమ చేస్తారు. స్కూల్ కిట్‌కు సంబంధించిన వస్తువుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడలేదు. అత్యంత పారదర్శకంగా రివర్స్ టెండరింగ్, ఈప్రొక్యూర్‌మెంట్ విధానంలో సేకరించారు.

### చదువుకు పేదరికం అడ్డుకాకూడదు: మంత్రి సురేష్

విద్యా ప్రమాణాలు పెంచడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పేద విద్యార్థులకు బంగారు బాట వేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నాడు - నేడు కింద ప్రతి పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దామని, నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని సీఎం జగన్ భావించారని, 'జగనన్న విద్యాకానుక'తో విద్యార్థులకు సీఎం జగన్ అండగా ఉన్నారని మంత్రి సురేష్ తెలిపారు.



### జగన్ మావయ్య అంటే ఎంతో ఇష్టం..

సభ వేదికపై సీఎం వైఎస్ జగన్‌ని విద్యార్థులు మావయ్య అంటూ సంబోధిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. వారు మాట్లాడిన తీరు ఆకట్టుకుంది. జగన్ మామాయ్య సీఎం అయిన తర్వాత చాలా పథకాలు ప్రవేశ పెట్టారని, 'జగనన్న విద్యాకానుక'ను ప్రారంభిస్తున్నారని తెలిపారు. నేను భవిష్యత్‌లో కలెక్టర్ కావాలని అనుకుంటున్నా. నేను కలెక్టర్ అయ్యేంతవరకు సీఎంగా జగనే ఉండాలని కోరుకుంటున్నా. జగన్ మావయ్య అంటే నాకు ఎంతో ఇష్టం అంటూ హైస్కూల్ విద్యార్థిని అభిమానాన్ని చాటుకుంది. మరో విద్యార్థిని లీలాలహరి మాట్లాడుతూ 3వ తరగతి వరకు ప్రైవేట్ స్కూల్‌లో చదివానని, కానీ ఇప్పుడు గవర్నమెంట్ స్కూల్‌లో చేరానని తెలిపింది. జగనన్న విద్యాకానుక ఇవ్వడం పట్ల చాలా ఆనందంగా ఉందని పేర్కొంది. ఈ స్కూల్‌లో చదవడం తనకు చాలా గర్వంగా ఉందని, అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థిని తెలిపింది.

విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని తల్లిదండ్రులు తెలిపారు.

## హెరిటేజ్ బిల్డింగ్స్ పునరుద్ధరణ ఎమ్మెల్యే వాసుపల్లి ఘనత



పూర్ణ మార్కెట్: విశాఖ పాత నగరంలో ఉన్న టౌన్ హాల్ & పాత మునిసిపల్ ఆఫీస్ హెరిటేజ్ బిల్డింగ్స్ వర్క్స్ తనిఖీ చేయడానికి విచ్చేసిన లిఆంధ్రరాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎమ్.వి.వి.సత్యనారాయణ లతో కలిసి తనిఖీ లో పాల్గొన్న లివిశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఈ పాత నగరం లో పుట్టి ప్రతీ పేదవాడి నాడి తెలిసిన ఎమ్మెల్యే విశేష కృషి వలన దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధీ ద్యేయం గా పని చేయాలని దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే లిఫిబ్రవరి 2019 లో 70 కోట్లతో హెరిటేజ్ బిల్డింగ్స్ ను శంకుస్థాపన చేశారు. ఈ పనుల్లో భాగంగా లిటౌన్ హాల్ నిమిత్తం 7.17కోట్లు లిమునిసిపల్ ఆఫీస్ నిమిత్తం .4.64కోట్లతోలి చేపట్టిన పనులను డిసెంబర్2020 నాటికి పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ ప్రోగ్రాం లో అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, వార్డ్ ప్రెసిడెంట్ సంకాబక్తుల సన్యాసి రావు, కార్పొరేటర్ అభ్యర్థి ఉమా మహేశ్వర రావు, కొల్లి సింహాచలం, బేహారా వెంకట రత్నం,వార్డ్ ప్రెసిడెంట్స్ మాణిక్యాలరావు, తాతా రావు, మాసిపోగు రాజు, శ్రీనివాస్ మరియు జీవీఎంసీ కమిషనర్ సృజన మేడం, జీవీఎంసీ అధికారులు, స్మార్ట్ సిటీ వింగ్ వెంకటేశ్వర రావు, వినయ్ కుమార్, సుధాకర్, కాంట్రాక్టర్లు వర్కర్స్, తదితరులు హాజరయ్యారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను అందజేస్తున్న అనిల్ కుమార్ రాజు




సీతమ్మధార: విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం 24వ వార్డులోవున్న జీవీఎంసీ. ఎన్ ఎం సి హెచ్ స్కూల్లో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యకానుక కార్యక్రమం లో ముఖ్య అధితి, 14 వార్డ్ వైస్సార్ కార్పొరేటర్ అభ్యర్థి అనిల్ కుమార్ రాజు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్కూల్స్ సూపర్వైజర్ ప్రభావతి గారు,హెడ్మాస్టర్ రాంప్రసాద్ గారు 24 వవార్డ్ గ్రామ పెద్దలు, వైస్సార్ అభిమానులు, మహిళాలు మరియు వార్డు ముఖ్య నాయకులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలి



ములగాడ: పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని,అప్పుడే వారు సమాజానికి, దేశానికి మంచి పేరును తెగలరని,స్వయం ఉపాధి పొందగలరని అన్నారు.

జీవీఎంసీ60వ వార్డులో ఏర్పాటు చేసిన లిటిల్ లెజెండ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ పి. వి.సురేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలని,దేశ భవిష్యత్తు కు పునాదులైన విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చిదిద్దాలని కోరారు. ఫీజుల వసూళ్లలలో పేదవిద్యార్థులకు వెసులుబాటు కల్పించాలని యాజమాన్యాన్నికోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, పిల్లలు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ట్రస్ట్ సేవలు శ్లాఘనీయం

శ్రీకాకుళం : మధర్ థెరిస్సా సిస్టర్స్ మిషనరీస్ ఆఫ్ ఛారిటీ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ అభివర్ణించారు. గురువారం ఉదయం స్థానిక ఆర్ట్ కళాశాలలోని గిరిజన యువత శిక్షణ కేంద్రంలో నర్సింగ్ శిక్షణ పొందిన రెండవ బ్యాచ్ విడుదల కార్యక్రమానికి జె.సి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



స్థానిక 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి జగన్ అన్న విద్య దీవెన పథకం ప్రవేశ పెట్టిన సందర్భంగా గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా దండుబజార్ ఎంవిడి స్కూల్‌లో పిల్లలకు యూనిఫామ్, బుక్స్, బ్యాగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్సీపీ నాయకులు గోలగని రవీశ్వర్రావు గారు, సారిపిల్లి వెంకట రమణ గారు,వుటగెడ్డ వెంకట్రావు, బులెట్ రవి, వెంకటేష్, తిరుమలరావు, బీచ్ రమణ, కట్ట రాజు, బీచ్ రాజు, మూర్తి, కాయిత మధు, డోప్ప సూరి, టైలర్ రామకృష్ణ, సారిపిల్లి అప్పలరాజు, కండిపిల్లి సతీష్, చోల్లంగి శేఖర్, పల్లారాదలక్ష్మి కిలాని రమణమ్మ. కోరడ మాధవి, పుష్ప.మణి., పీతల సింహాచలం, ఉమ, తమినేని శ్రీను, గోలగని సతీష్, ముపర్తి శేఖర్, విజయ్, మణి తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే సీఎం కృషి అభినందనీయం

- మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు



దేవరాపల్లి : దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి అభినంద నీయమని మాజీ ఎంపీపీ కిలపర్తి బాస్కరరావు అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థుల కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుకను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగనన్న విద్యకానుకలో భాగంగా విద్యార్థులకు ఏడు రకాల వస్తువులు ఉన్న కిట్లు పంపిణీ చేశారు .దేవరాపల్లి అంబేద్కర్ కాలనీలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యా కానుక కిట్లను విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి కూడా ఇంగ్లీషు విద్యతో పాటు యూనిఫారమ్, బుక్స్, బూట్లు, బ్యాగ్‌తో పాటు అవసరమైన వస్తువు లను అందించడం జరిగిందన్నారు. స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో...

ఎంపీడీఓ సి.హెచ్ సుబ్బలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి సి.హెచ్. రవీంద్ర బాబు, డిప్యూటీ తహసీల్దార్ బి. అరుణ్ చంద్, కమిటీ చైర్మన్ ఎర్రా కన్నబాబు, మండల వైసీపీ నాయకులు కర్రి సత్యం, బూరె బాబురావు, అవుగడ్డ రాంమూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, లలితా ప్రసాద్, మొల్లి కృష్ణమూర్తి, కె వి రమణ, సోమిరెడ్డి పేరు నాయుడు, వాలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### జివియంసి భీమిలీ జోన్ 2వ వార్డ్ లో

# జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



భీమునిపట్నం: జీవిఎంసి భీమిలి జోన్ 2వ వార్డులో ఉన్నటువంటి అన్ని స్కూల్ లలో 2వ కార్పొరేటర్ అభ్యర్థిని శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి మరియు వైయస్సార్ సిపి నాయకుల ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ అభ్యర్థిని సరళా రాణి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి చదువుతున్న ప్రతీ పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు, వారికి మంచి చదువులను అందజేయాలని, భవిష్యత్తు లో ఉన్నత చదువులు చదివుకొని మంచి ఉద్యో గాలు చేసి వాళ్ళ కుటుంబ పరిస్థితులను మెరుగు పరచాలి అనే సహృదయంతో ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృత హస్తం, మధ్యాహ్న భోజన పథకం ,వైయస్సార్ బాల సంజీవని, వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకంతో పాటు నేడు జగనన్న విద్యా కానుక పథకానికి శ్రీకారం చుట్టారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి , పీతల వెంకటప్ప రావు , చిల్ల సూర్య నారాయణ , సీరపు శ్రీరాములు , తోనంగి యాళ్లాజి ,నమ్మి లక్ష్మణ దొడ్డి ప్రసాద్ ,నమ్మి లక్ష్మణ, కొయ్య శ్రీనివాస్ రెడ్డి సచివాలయ సెక్రెటరీలు, వార్డు వాలెంటీర్స్ తదితర నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు. అలాగే చిల్లపేట గ్రామంలో ఎస్ ఎన్ జే బి ఎ ఇ స్కూల్ ప్రిన్సిపాల్ సకుంతల దేవి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు జీవీఎంసీ భీమిలీ జోన్ 2 వ వార్డ్ చిల్లపేట గ్రామంలో ఎస్ ఎన్‌జేబిఎఇ స్కూల్ ప్రిన్సి పాల్ సకుంతల దేవి ఆధ్వ ర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వైఎస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మరియు యువజన విభాగం అధ్యక్షుడు బింగి. హరి కిరణ్ రెడ్డి చేతులు మీదగా చిల్లపేట గ్రామంజగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలోనాయకులు సరగడ.శివారెడ్డి, నీలాపు. త్రినాధ్ రెడ్డి,యువజన నాయకులు కిలిమి. సంతోష్, అప్పలసూరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దేవరాపల్లి మార్కెట్ వేలం పాట ఖరారు

దేవరాపల్లి : గత ఆరు నెలలు పాటు వాయిదా పడిన దేవరాపల్లి మార్కెట్ వేలంపాట గురువారం ఖరారైంది. వేలంపాట వాయిదా పడిన కారణంగా దేవరాపల్లి పంచాయితీకి రూ. 3 లక్షలు ఆదాయానికి గండి పడింది. ప్రస్తుతం నిర్వహించిన ఈ వేలంపాట ద్వారా గ్రామ పంచాయతీకి రూ. 2 లక్షల 7 వేలు ఆదాయం వస్తుందని మండల పంచాయతీ విస్తరణాధి కారిని ఎం. రాధిక, ఈ ఓ ఎల్. లింగన్న తెలిపారు. మార్కెట్ 1ద్వారా రూ. 1లక్ష 47 వేలు, మార్కెట్ 2 ద్వారా రూ. 60 వేలు ఆదాయం వస్తుందన్నారు. వేలం పాట దారులు పంచా యతీ నిర్ణయించిన విధంగా అక్టోబర్ 8 నుంచి ఆరు నెలల పాటు ఆశీలు వసూళ్లు చేసుకోవచ్చు నని వారు తెలిపారు.

## పరవాడ బీసీ కోలనీలో

# జగన్ అన్న విద్యా కానుకలు అందజేత



పరవాడ : మండలకేంద్రమైన పరవాడ బీసీ కాలనీలో గురువారము జగన్ అన్నా విద్యా కానుకలును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక నాయకులు పైల టివి అప్పారావు హాజరై అయన చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలకుమారి, సత్యవతి మరియు పిఎమ్ సి చైర్మన్ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ని కలిసిన బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్

### గ్రామీణ వైద్యుల సమస్యలపై వినతి పత్రం సమర్పణ



కాకినాడ : తూ.గో.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి.యస్.గౌరిశ్వరరావు ను బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.వి.కృష్టారావు ఆద్వర్యంలో అసోసియేషన్ రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం కలిసి గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్పందిస్తూ ప్రస్తుతం కోవిడ్-19 నిబంధనలు ప్రకారం కోవిడ్ లక్షణాలు కలిగిన వ్యక్తులు ఎవరైనా గ్రామీణ వైద్యుల వద్దకు వచ్చినట్లయితే వెంటనే వారిని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి పంపించవలెనని,గ్రామీణ వైద్యులు ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించాలని తెలిపారు.అదేవిధంగా బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులకు ఎప్పుడు ఏ అవసం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియ జేస్తూ అసోసియేషన్ సభ్యులను అభినం దించారు.

ఈ కార్యక్రమంలో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు, రాష్ట్ర సెక్రటరీ శిరికి.శ్రీనివాస్,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్స్ పదిలం.బెన్నబాబు,యస్.రామ లక్ష్మణరావు,జిల్లా ప్రెసిడెంట్ అద్దంకి.సూర్య, జిల్లా సెక్రటరీ యస్.మురళీధర్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ షేక్.ఆషిక్, బల్లా. నగేష్,కాకినాడ శాఖ సెక్రటరీ టి.చిట్టిబాబు మరియు అసోసియేషన్ సీనియర్ సభ్యులు రాఘవ,రాజు,సత్యనారాయణ,తుని మండల అధ్యక్షుడు ఆచార్యులు,మండపేట మండల అధ్యక్షుడు కాకర.శ్రీనివాస్ మరియు జయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయి విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం

నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



విద్యాకానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నాతవరం : ఉన్నత స్థాయి విద్య అందిం చడమే ప్రభుత్వ ధ్యేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం నాతవరం మండలం ములగపూడి మండల పరిషత్ పాఠశాలలో విద్యాకానుక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని రూపొందించారని చెప్పారు. గతంలో పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫారాలు అందజేసేవారని, ఈ ప్రభుత్వంలో నాణ్యమైన దుస్తులతో పాటు బూట్లు, రెండు జతల సాక్సులు, బ్యాగ్, బెల్ట్, పాఠ్య, నోటు పుస్తకాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. నాడు నేడు కార్యక్రమంలో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గతానికి భిన్నంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ముందుగా పాఠశాల లను నాడు నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేశారని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సౌకర్యాలు ఉండాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలు అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థి కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు ఏ మాత్రం తీసుకుపోకుండా ఉండాలనే విధంగానే బూట్లు, సాక్సులు, బెల్ట్‌తో పాటు బ్యాగ్ కూడా ప్రభుత్వమే ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, పైల సునీల్, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె వరహాలబాబు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ఎంఇఒ టి.అమృతకుమార్, ఎంపిడిఒ యాదగిరీశ్వం˘రావు, ఏపిఎం మంగ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గురువారం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మహ రక్త దాన కార్యక్రమంలో 29 వ (పాత 20 వ) వార్డ్ టీడీపీ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ ఆధ్వర్యంలో వార్డ్ నుండి 9 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రదాన కార్యదర్శి సూరిబాబు, శ్రీకాంత్,అప్పల రాజు, అప్పల సూర్యారావు, కనకల రాజు తదితరులు పాల్గొన్నారు.

### హనుమంతరావు ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి

## నిత్య అన్న సత్ర సమాజం పాలక వర్గం సమావేశం



అన్నవరం : ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి నిత్య అన్న సత్ర సమాజం పాలక వర్గం సమావేశం కారుమూరి హను మంతరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ సమావేశంలో ఇటీవల స్వర్గస్తులైన సత్రం కోశాధికారి మద్దుల రామారావు , పాలక వర్గ సభ్యులు యీగా శ్రీమన్నారాయణ గారు, గ్రంధి పిచ్చయ్య గార్లకు శ్రద్ధాంజలి ఘటించి అయిదు నిమిషాలు మౌనం పాటించి సభ్యులందరూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అయితే ఈ సమావేశంలో నేటి వరకు సహాయ కోశాధికారి గా ఉన్న రేపాక రామ సత్యనారాయణ గారిని కోశాధికారిగా నియమించడం జరిగింది అలాగే రాబోయే కాలంలో కార్తీక మాసం సందర్భంగా కరోనా పరిస్థితులలో వీలైనంత వరకు విజయదశమి నుండి సత్రం తెరుచుటకు తదితర ఏర్పాటుకు అధ్యక్షులకు,కార్యదర్శి లకు అధికారం ఇస్తూ తీర్మానించారు అలాగే నూతనంగా ఎన్నికైన కోశాధికారికి,అధ్యక్షులు కారుమూరి హనుమంతరావు గారు కార్యదర్శి పేరూరి గాంధీ,ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు, సభ్యులు యావన్మంది హర్షం వ్యక్తం చేసి అభినందన లతో సంఘీబావం ప్రకటించారు.

### షుగర్ ఫ్యాక్టరీ ఏవో రమణమూర్తి చేతుల మీదుగా

## షెటిల్ టోర్నమెంట్ ప్రారంభం



చోడవరంలో షెటిల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు రమణమూర్తి

చోడవరం : చోడవరం పట్టణంలోని సర్కిల్ కార్యాలయం వద్దా దసరా పురస్కరించుకొని షటిల్ టోర్నమెంట్ను ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు, షుగర్ ఫ్యాక్టరీ ఏవో రమణమూర్తి చేతుల మీదగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చోడవరం సీఐ కరణం ఈశ్వరరావు, ఎస్ ఐ అట్టాడ విభూషణ రావు, షటిల్ క్రీడాకారులు దొడ్డి కిషోర్, చిరంజీవి, కృష్ణ నాయుడు, సతీష్, పతివాడ దొర, రవి, వాసు, వల్లి తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికీ

## దివిస్ యాజమాన్యం సాయం




భీమునిపట్నం: భీమిలీ మండలం చిప్పాడ లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుటకు రెండు వందల నలభై ఐదు మంది లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నూర్జ హన్ సమక్షంలో గ్రామ వాలంటీర్ లు సచివాలయం సిబ్బంది చేతులు మీదుగా ప్రభుత్వం వారు అందించిన గ్రాంటుకు అదనంగా దివిస్ యాజమాన్యం మూడు వందలు చొప్పున మొత్తం ఏడు లక్షల ముప్పయి ఐదు వేలు చెక్కు రూపేణా దీవిస్ జనరల్ మేనేజర్ వై ఎస్ కోటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ఇందులో ఉన్న ప్రతీ ఒక్కరికీ వ్యక్తిగత మరుగు దొడ్డి సక్రమంగా వినియోగించు కోవాలని పర్యావరణ పరిర్షణలో ప్రతిఒక్కరూ బాధ్యతా యుతంగా భాగస్వామ్యం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధివిస్ సామాజిక విభాగం మేనేజర్ డి సురేష్ కుమార్, ఫణి, శేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ చేయూత లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం

చోడవరం : చోడవరం క్లస్టర్ పరిధిలోని వైయస్సార్ చేయూత లబ్ధిదారు లకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. చోడవరం లోని ప్రైవేటు కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అతిథులుగా ఐ టి సి, హెచ్యూఎల్, పి ఎన్ జి కంపెనీల ప్రతినిధులు హాజరై కిరాణా షాపు నిర్వహణకు సంబంధించిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు రత్నాకర్, డి పి ఎం ఎల్ హెచ్ కుమార్ స్వామి, ఏ పీ ఎం ఎల్ హెచ్ బాలరాజు, ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, చోడవరం ఏపీ ఎం ఆదినారా యణ, ఐదు మండలాలకు చెందిన ఏపీఎం లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



కిరాణాషాపు యజమానులకు వ్యాపారం మెలకువలను వివరిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

# పాఠశాలలను వదలరా ... !

## స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్మించిన పాఠశాలలో సచివాలయాల ఏర్పాటు సహించేది లేదు

## అవసరమైతే రాజకీయాలకు అతితంగా పోరాడుతాం

## ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు




కంచరపాలెం : సచివాలయాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థ ద్వార నిర్మించిన పాఠశాలలను ప్రస్తుత ప్రభుత్వం విడిచిపెట్టకపోవటం బాధాకరమని ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు మండిపడ్డారు . జివిఎంసి 49 వ వార్డు పరిధి బర్మా క్యాంపు వద్ద సరస్వతి ఎడ్యుకేషన్ సొసైటీ వారు 1985లో నుంచి స్కూలు నిర్వహిస్తుండగా ప్రస్తుతం జివిఎంసి అధికారులు అదే భవనంలో ఏర్పాటు చెయ్యడానికి యత్నించడంపై విష్ణు కుమార్ రాజు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు ఆయా ప్రాంతంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో విష్ణు కుమార్ రాజు మాట్లడుతూ శిథిలా వ్యవస్థలో ఉన్న స్కూల్ బిల్డింగ్ ను గ్రామస్తుల కోరిక మేరకు తమ చొరవతో స్వచ్ఛంద సంస్థ దాతలు అయినటు వంటి వాల్తేర్ రౌండ్ టేబుల్ 92 క్లబ్ వారి సౌజన్యంతో సుమారు 45 లక్షలు వెచ్చించి నిర్మించిన స్కూల్ భవనాన్ని గ్రామ సచివాలయం కి కేటాయిస్తే సహించేది లేదన్నారు . తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో సదరు స్థలం ప్రయివేటు స్థలమైన జివిఎంసీ వారికి గిఫ్ట్ రూపంలో అప్పగించి ఆప్రాంతంలో పాఠశాల నిర్మాణం చేపట్టాలని సూచించడం జరిగిందని అయితే జివిఎంసీ వారు తమవద్ద నిధులు లేవని చేతులెత్తేయడంతో స్వచ్ఛంద సంస్థ దాతలు అయినటు వంటి వాల్తేర్ రౌండ్ టేబుల్ 92 క్లబ్ వారి సౌజన్యంతో సి.ఎం .ఆర్ రమణ సహకారంతో పాఠశాల భవంతి నిర్మించడం జరిగిందన్నారు . ఇదిలా వుండగా ప్రస్తుతం అభవంతిలో సచివాలయం ఎర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు . తాను ఎమ్మెల్యే గా కొనసాగినప్పుడు నియోజక వర్గం పరిథిలో ప్రజల సౌకర్యార్థం ప్రతిప్రాంతంలో సామాజిక భవనాలు నిర్మించామని ప్రస్తుతం ప్రజ అవసరాలకు ఒక్క సామాజిక భవనం లేకుండా సచివాలయం ఏర్పాటు చేయడం బాధకరమని అన్నారు .

గత ప్రభుత్వం హాయంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న కేంటీన్ లను ఏర్పాటు చేస్తే అవి తొలగించారని ఆరోపించిన ఆయన వైసీపీ ప్రభుత్వం హయాంలో అబివృద్ధి కుంటుపడిందని, ఎక్కడికక్కడ రహదారులు శిథిలావస్థలో దర్శనమిస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం విద్య దీవెన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అబినందనీయమన్న ఆయన పాఠశాలను తొలగించి భవనాల్లో సచివాలయాల కార్యాలయాలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఇప్పటికైన జీవీఎంసీ అధికారులు మొండి వైకరి మార్చుకొని పంచ గ్రామంలో నివాసముంటున్న చిన్నారుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థ ల సహకారంతో ఏర్పాటు చేసిన బావనాన్ని పాఠశాల కు వినియోగించాలని లేని పక్షంలో రాజకీయలకు అతితంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# మహిళల రక్షణకు మహిళ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

## -మహిళల పై జరిగే అరాచకాలను, హత్యాచారాలను అరికట్టాలి

## - సౌత్ జోన్ ఏసిపికి వినతి పత్రం అందజేసిన జనసేన నేత రెయ్యి రత్నం

గాజువాక : నియోజవర్గం 65వ వార్డు వాంబే కాలనీలో జరిగిన ఘటనపై గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 65వ వార్డు జనసేన - బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి రెయ్యి రత్న, జనసేన నాయకులు గురువారం విశాఖ సౌత్ జోన్ ఏ.సి.పి ని కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా రెయ్యి రత్న మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేలా పోలీసు వారు తగు చర్యలు తీసుకోవాలని పోలీసు వారితో చర్చిం చడం జరిగిందని తెలిపారు. మరొకసారి మహిళలకు ఎటువంటి సమస్య రాకుండా వారికి అందుబాటులో ఉండేందుకు గాజువాక పట్టణ ఫరిదిలో మహిళా పోలీస్ స్టేషన్ ఒకటి ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో తెలియజేయడం జరిగిందన్నారు. హత్యాచారం జరిగిన బాలికకు ప్రభుత్వం తగు సహాయం చెయ్యాలని, అలాగే చేసిన సహాయాన్ని మీడియా ముఖంగా తెలియజేయాలని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకే దళితులపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుంటూరు నరసింహమూర్తి, సాడే రామారావు, హరిబాబు, జైకుమార్, జగదీష్, స్వామి వీర మహిళలు సంధ్య, లక్ష్మి, ఈశ్వరమ్మ, లీలావతి, చందు తదితర జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.

# ప్రతి ఒక్కరూ విద్యకు చేరువ కావాలి



కంచరపాలెం : ప్రతి ఒక్కరు విద్యకు చేరువ కావాలన్నా లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు నేడు లో భాగంగా జగనన్న విద్యా కనుక కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని 50 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ పెర్కొన్నారు .

ఈమేరకు జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మురళీనగర్ వద్ద నున్న జీవీఎంసీ పాఠశాలలో జగనన్న విద్యా కనుక కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు .కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కిట్ లను పంపిణీ చేసారు . ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వ పాఠశాల ద్వార నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో నాడు -నేడు కార్యక్రమం ద్వార ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేవిధగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు . కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బ్రహ్మజీ మాస్టర్, వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత,ఎ .ఎస్ నాయుడు మాస్టర్(మాజీ ప్రధానోపాధ్యాయులు) , పైడి కృష్ణరావు మాస్టర్, పొన్నాడ అప్పారావు మాస్టర్ ( డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ) పైడి ప్రతాప్, సీపాన రాము, శివాజీ ,జగదీష్ ,కనమటి రఘు, పేడాడ సత్యనారాయణ, పొన్నాడ రాంబాబు,సుమతి ,సోనీ ,సరస మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



కంచరపాలెం : ప్రతి ఒక్క చిన్నారికి నాణ్య మైన విద్యను అందించే విదంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటుకు ముక్యమంత్రి వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని 46వ వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి కటుమూరి సతీష్ పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 46వ వార్డు శాంతి నగర్ జీవీఎంసీ ప్రైమరీ పాఠశాల లో జగనన్న 'విద్యా కానుక' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కిట్ లను పంపిణీ చేసారు .ప్రతి పేద విద్యార్థికి కూడా ఇంగ్లీషు విద్యతో పాటు యూనిఫారమ్, బుక్స్, బూట్లు, బ్యాగ్‌తో పాటు అవసరమైన అనేక వస్తువులను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు చేయుత నిచ్చేవిధంగా అమ్మ ఒడి ద్వార ఆర్థిక సహయం అందజేయటంజరిగిందన్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు, దుధి నర్సింగ్ రావు, కె.చిన్న, గోవింద్, లావనయ్య, కృష్ణ, ఎంవి రమణ, రామారావు, కృపా, కనక రాజు మరియు వార్డు ముఖ్య నాయకులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుక పంపిణీ



విశాఖపట్నం : జిల్లాలో జగనన్న విద్యాకానుక పథకం లో జిల్లాలోని 43 మండలాలలో ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న 3,17,202 మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ.1350/- విలువ చేసే 1) 3 జతల ఏకరూప దుస్తులు 2) స్కూలు బ్యాగు 3) ఒక జత బూట్లు మరియు 2 జతలసాక్సులు 4) స్కూలుబెల్టు 5)నోటు పుస్తకాలు 6) పాఠ్య పుస్తకాలు అందిస్తారని పెందుర్తి శాసనసభ్యులు ఎ. అధీప్‌రాజ్ తెలిపారు. గురువారం పెందుర్తి మండలం సరిపల్లి జిల్లా పరిషత్ హై స్కూలులో జగనన్న విద్యాకానుక పథకం పంపిణీ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో...

జిల్లా విద్యా ధికారి లింగేశ్వరరెడ్డి, సమగ్ర శిక్షా అభియాన్ పథక సంచాల కులు మల్లిఖార్జునరెడ్డి, యితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భీమిలి మండల గ్రామ సచివాలయంలో

# వాలంటీర్ల నియామకంనకు ధరఖాస్తులు ఆహ్వానం

భీమునిపట్నం : భీమిలి మండలం పరిధిలోని గ్రామ సచివాలయంలో వాలంటీర్ల నియామకం కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మెమో నంబర్ 82/జి.వి.డబ్ల్యు. వి/వి.ఎస్.డబ్ల్యు.ఎస్/వాలంటీర్లు 17-4-20 పురస్కరించుకుని ఈ నియామకాలు జరుగుతున్నట్లు చెప్పారు. కాగా మండలం లోని నిడిగట్టు గ్రామ సచివాలయంలో 1. అమనాం లో 2.అన్నవరంలో 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ అన్నారు. అయితే పదవతరగతి పైబడి విద్యార్హతలు గల. యువతీయువకులు, 1-1-2020నాటికి 18ఏళ్ళు నుంచి 30ఏళ్ళలోపు వయస్సు ఉన్నవారు. nttps://gswsvolunteer.apcfss.in కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఈనెల 11 వ తేదీ లోపు విద్యార్హతలు, కులం, స్థానిక నివాసం వివరాలతో పొందుపరచాలనీ ఆ ప్రకటనలో తెలిపారు.

## జివియంసి భీమిలీ జోన్ 3వవార్డులో

# జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న విద్యా కానుక గురువారం నుంచి ప్రారంభమై నవి. స్థానిక శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ గుడి వద్ద ఉన్న ఎం.ఎఫ్.సి.యూ.పి.స్కూల్, మోడల్ స్కూల్ మరియు భీమిలి జోన్ 3 వవార్డులో ఉన్నటువంటి అన్ని స్కూల్ లలో జీవీఎంసీ భీమిలీ జోన్ 3 వ వార్డు అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖరావు మరియు వైయస్సార్ సిపి నాయకుల జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అంద జేశారు . ఈ సందర్భంగా. 3 వ వార్డు అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖరావు మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యావంతుడు అవ్వాలనే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రోజు విద్యా కానుక ప్రారంభించడం జరిగిందని ప్రతి పేదవాడు కూడా ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళి నిశ్చింతగా చదువుకునే విధంగా గా పాఠశాల వాణ్ని కూడా నాడు నేడు కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయి అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు ,బీసీ సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు ,మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ ,కోండ్రు రామసూరప్పడు,అప్పికొండ అప్పలనాయుడు, వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగ ), చెల్లూరి గౌరి నాయుడు, బోని సంజీవరావు ,కర్రోతు రమణ బాబు ,భాగం గోపాల రావు,మైలపల్లి లక్ష్మణరావు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగేజీవీఎంసీ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాచలం చెట్టి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, మైలపల్లి భారతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మైలపిల్లి భారతి మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం నుండి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మనిషి పుట్టక ముందు నుండి గిట్టే వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాచలం చెట్టి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ అందరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కమిటీ సభ్యులకు తల్లి తండ్రులకు కోరారు. ఈ కార్యక్రమం లో ఎం. లక్ష్మణరావు, వై. హరి, దుర్గా రెడ్డి, మహేష్, చంటి, సంజీవరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటి సభ్యులు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మైలపిల్లి భారతి జగనన్న విద్యా కానుక కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, హెచ్ ఎం చిల్ల. చిన సూర్య నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం, : రాష్ట్రంలోని ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలనేదే ముఖ్యమంత్రి ధ్యేయమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. అందులో భాగంగానే అమ్మఒడి, విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్ మెంట్, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, నాడు నేడు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేసారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న విద్యాకానుక పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడి ఆ కుంటుంబానికి ఆసరా కావాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి ధ్యేయమని అన్నారు. ఆ చదువుతో కుటుంబం ఏ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి ప్రజల బాగు కోరే విధంగా ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కార్పొరేట్ చదువుల కోసం తల్లితండ్రులు తమ సంపాదనలో ఎక్కవగా ఖర్చుచేయాల్సివచ్చేదని, కాని నేడు ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా విద్యార్థి కోరుకున్న ఉన్నత చదువులను సైతం చదువుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిదన్నారు. విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో



ఉండి విద్యను అభ్యసించేవిధంగా నాడు నేడు కార్యక్రమంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్పుచేసిన సంగతిని ఉపముఖ్యమంత్రి గుర్తుచేసారు. అలాగే పాఠశాలలు తెరవకముందే విద్యార్థులకు అవసరమైన 3 జతల యూనిఫారాలు, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, బెల్ట్ , సాక్స్, షుస్ అందించడం జరుగుతుందని చెప్పారు. యూనిఫారాలను కుట్టించుకొనేందుకు తల్లుల ఖాతాల్లో నగదును కూడా జమచేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, 1 నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పిల్లలకు బడికి పంపే పేద విద్యార్థుల తల్లులకు అమ్మఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారం, పాఠశాలల్లో విద్యను అభ్యసించేవారికి జగనన్న గోరుముద్ద క్రింద ప్రతి రోజూ మెనూ మార్చి రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కళాశాలల్లో చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్ మెంట్ ను కూడా అందిస్తున్న సంగతిని ఉపముఖ్యమంత్రి గుర్తుచేసారు. రాష్ట్ర చరిత్రలోనే ఇదొక సువర్ణధ్యాయమని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందించారు. రానున్న వారం రోజులు పండుగలా పాఠశాలల్లో కిట్ల పంపిణీ నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత రాష్ట్ర శాసనసభాపతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రానికి అభివృద్ధి పధంలో నడిపించే ముఖ్యమంత్రి మనకు ఉన్నారని కొనియాడారు. జగనన్న విద్యాకానుక కార్యక్రమంలో తాను పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని, జగనన్న విద్యా కానుక ఒక అద్భుతమైన కార్యక్రమమని కితాబిచ్చారు. ఈ కార్యక్రమం వలన పేద ,బడుగు విద్యార్థుల తల్లితండ్రులకు ఎంతో ఊరట కలిగిస్తుందని, గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివించాలంటే ఏదో చిన్నచూపు ఉండేదని, అందుకే ఎన్ని ఇబ్బందులు ఎదురైన ప్రైవేట్ పాఠశాలల్లో అప్పులు చేసి మరీ చదివించేవారని తెలిపారు. కాని ఇపుడు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలకు జాయిన్ చెయ్యడానికి ఉత్సాహ పడుతున్నారని, ఎందుకంటే గతంలో చదివించాలంటే ఏడాదికి సుమారు రూ.20వేలు ఖర్చు అయ్యేదని, ఇది కాకుండా పుస్తకాలు, బట్టలు,బ్యాగు,షు లాంటివి అధిక ఖర్చు చేయాల్సి వచ్చేదని చెప్పారు. కాని ఇపుడు జగనన్న తల్లి ఖాతాలోకి అమ్మఒడి క్రింద రూ.15వేలు, జగన్నన్న విద్యా దీవెన కింద స్కూల్ యూనిఫామ్ ,బ్యాగు,షు,పుస్తకాలు ఫ్రీ గా అందజేయడం జరుగుతుందన్నారు. ఇంకా నాడు నేడు కార్యక్రమంతో పాఠశాల స్థితి గతులు పూర్తిగా మార్చేయడం జరిగిందని, ఇంత కన్నా అద్భుతం ఇంకా ఏం కావాలని సభాపతి అన్నారు. అనంతరం జగనన్న విద్యాకానుకలను విద్యార్థులకు అందజేసారు.

జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక ద్వారా జిల్లావ్యాప్తంగా 3300 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2,49,405 మందికి లబ్ధిచేకూరనుందని చెప్పారు. రానున్న వారం రోజుల్లో జిల్లాకు రూ.38.16 కోట్లు విలువ గల జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ప్రతీ కిట్ లో ఒక స్కూల్ బ్యాగ్, మూడు జతల యూనిఫాం, బూట్లు, సాక్సులు, బెల్టు, నోటు, పాఠ్యపుస్తకాలు అందజేయడం జరుగుతుందని, యూనిఫారాలు కుట్టించుకునేందుకు తల్లుల ఖాతాలకు నగదును జమచేయడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె.నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, సమగ్ర శిక్షణ అధికారి పథక సంచాలకులు పైడి వెంకటరమణ, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వాసుపల్లి చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక పంపిణీ



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా నియోజకవర్గ పరిధిలోని మొత్తం 38 స్కూల్స్ లో 7200మంది బాలురు బాలికలకు జగనన్న విద్యా కానుక పంపిణీ లో భాగంగా 1094 మందికి -39 - క్వీన్ మేరీ హై స్కూల్, పాత పోస్ట్ ఆఫీస్ లో పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో వైస్సార్సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, ముస్లిం మైనారిటీ మహిళా ప్రెసిడెంట్ సబిర బేగం, కార్పొరేటర్ అభ్యర్థి కొల్లి సింహాచలం, వార్డ్ ప్రెసిడెంట్ సూరాడ తాతారావు, సాధిక్, స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు , అధిక సంఖ్యలో పిల్లలుతల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు లేని పేదవిద్యార్థిని కి .5,000/- లను కాలేజ్ చదువు నిమిత్తం ఎమ్మెల్యే చేతుల మీదుగా ముస్లిం లీడర్ సాధిక్ ఇప్పించారు.

విశాఖ అర్బన్ 4నియోజకవర్గాలలో, బాలురు 13303, బాలికలు 16362

మొత్తం లి29665, విశాఖ జిల్లా లో, బాలురు 152850, బాలికలు 164352 మొత్తం 317202లి ఆంధ్ర రాష్ట్రం లో మొత్తం 42,34,322 .

ఈ ప్రోగ్రాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ లి42.34 లక్షల మంది ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులందరికీ .650 కోట్ల ఖర్చుతో 'స్టూడెంట్ కిట్లు' జగనన్న విద్యా కానుకలి ఇచ్చిన ఘనత ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 'వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిలి కే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. కొత్త సిలబస్‌తో కూడిన పుస్తకాలు, 3 జతల యూనిఫాం, ఒక జత బూట్లు, 2 జతల సాక్స్, బెల్ట్, నోట్‌బుక్‌లు, స్కూల్‌బ్యాగ్‌లి ను మొత్తం 7వస్తువులను పంపిణీ చేయడం జరిగింది.

బాలురకు స్కై బ్లూ రంగు, బాలికలకు నేవీ బ్లూ రంగు బ్యాగులులి అందించటం జరిగింది.

మొదటి తరగతి నుంచి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మరో హామీ అమలుకు శ్రీకారం చుట్టారు. మరియు రాష్ట్రంలో విద్యాశాఖకి సీఎం వైయస్ జగన్ అత్యంత ప్రాధాన్యతనిచ్చి జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, నాడు-నేడు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయటం ద్వారా విద్యా శాఖలో సంక్షేమ పథకాల ద్వారా డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడం, ప్రాథమిక స్థాయి నుంచే అత్యుత్తమ విద్యని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుండటం ప్రభుత్వ పనిచేస్తుండటం గమనార్హం.

## 500 కేజీల గంజాయి పట్టివేత



కొయ్యూరు : కొయ్యూరు మండలం మర్రిపాలెం చెక్ పోస్ట్ వద్ద 500 కేజీల గంజాయిని పట్టుకున్నామని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర తెలిపారు. వాహ నాలు తనిఖీలు నిర్వహి స్తుండగా గురువారం ఉదయం ఆయిల్ ట్యాంకర్‌లో ఈ 500 కేజీల గంజాయి పట్టుబడిందన్నారు. రాజస్థాన్‌కు చెందిన శరత్‌సింగ్ (40)ను అదుపులో తీసుకున్నామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాకానుక కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



జగనన్న విద్యాకానుక కిట్లను అందజేస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ

కొయ్యూరు : మండలంలో కొయ్యూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాకానుక కార్యక్రమాన్ని గురువారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ, అరకు ఎంపి గొడ్డేటి మాధి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాకానుక కిట్లను అందజేశారు. ముందుగా ఎం.మకవరం గ్రామంలో నాబార్డ్ మా తోట కార్యక్రమం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ మాకవరం గ్రామంో ఇస్తరాకుల కుట్టు మిషను 20 మందికి మహిళలకు నాబార్డు వారు అందించిన చాలా సంతోషకరమన్నారు. అనంతరం ఇస్తరాకుల కటింగ్ మిషన్‌ను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. మాకవరం గ్రామంలో నాబార్డ్ రామ్కి పౌండేషన్ ఆధ్వర్యంలో బహుళ నీటి వసతి కల్పనకు శంకుస్థాపన చేశారు నాబార్డు వారి సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, రైతులను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్లడం చాలా సంతోషకరం అన్నారు. పల్లెలు బాగుంటే, పట్టణాలు బాగుంటాయి, నీ పట్టణాలు బాగుంటే, దేశం బాగుంటుందని ఆమె తెలిపారు. అరకు పార్లమెంట్ సభ్యులు మాధవి మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్న నాబార్డ్ మా తోట వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ప్రాంతంలో చిన్నపాటి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి, వారి అభ్యుదయానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గిరిజన ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందేందుకు మా తోట కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. నాబార్డు సిజిఎం జనరల్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ఎం.మాకవరం గ్రామంలో ఇస్తరాకుల కుట్టు మిషను ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గిరిజనులు మరింత అభివృద్ధి చెందేందుకు ఇంకొక 500 మందికి మా తోట కార్యక్రమంలో మొక్కలు ఇచ్చి, పంట చేతికొచ్చే అంతవరకు తోడుగా ఉంటామన్నారు. విద్యాకానుక కార్యక్రమం గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లికి, అమ్మఒడి పేరుతో 15000 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చించి ఖర్చు చేస్తుందన్నారు. కాంపౌండ్ వాల్, వాటర్ ప్లాంటేషన్, సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యాదీవెన పేరుతో విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం జగనన్న అండగా నిలబడి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సిఎం ప్రభాకర్ బెహరా, నాబార్డు డిడి సుగ్గు శ్రీనివాసరావు, సిఎస్ఆర్ రామిరెడ్డి, శ్రావణితో పాటు మండల తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఒ మేరీరోజ్, వైసిపి నాయకులు బడుగు రమేష్, ప్రసాద్, వైసిపి కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



గొలుగొండ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం గొలుగొండ మండలం ఏటిగైరంపేట పాఠశాలలో జగనన్న విద్య కానుక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని సదుపాయాలు సమకూర్చేలా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. ఇప్పటికే మన బడి నాడు నేడు కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించే పనులు చేపట్టారన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే నేరుగా మూడు జతల యూనిఫారాలు, స్కూల్ బ్యాగ్, పాఠ్య, నోటు పుస్తకాలు, బూట్లు, సాక్సులు, బెల్ట్‌లను కిట్ రూపంలో ఇస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఠీవీగా బడికి వెళ్లేలా ముఖ్యమంత్రి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్నీ సదుపాయాలు సమకూర్చడం విద్యార్థులు, తల్లిదండ్రులకు వరంగా మారిందన్నారు. అనంతరం జగనన్న విద్యాకానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిటికెల భాస్కర్‌నాయుడు, సుర్ల గిరిబాబు, లెక్కల సత్యనారాయణ, ఎంఇఒ టి.అమృతకుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుకను పంపిణీ చేసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుకను పంపిణీ చేసిన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన. గురువారం ఆమె, జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల చిన్నవాల్తేర్ లో 30మంది విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కింద యూనిఫాంలు, మాస్కులు, బూట్లు, సాక్సులు, బెల్టులు, పాఠ్య పుస్తకములు మరియు నోటు పుస్తకములు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక స్కూల్ కిట్లను అందజేస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థి ఉత్తమ ర్యాంకుకు తగు కృషి చేసి ప్రభుత్వ ఆశయాలను సఫలీకృతం చేయాలని ఉపాధ్యాయులను, విద్యార్థులను కోరారు.

మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. వి.సన్యాసి రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కృష్ణవేణి, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ ప్రతినిధులు స్థానిక నాయకులు వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కలిశారు. గురువారం ఆయన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పైలా సోమినాయుడు, ఈవో ఎంవీ సురేష్, ఆలయ అర్చకులతో కలిసి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. దుర్గాదేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించాల్సిందిగా సీఎం జగన్‌ను ఆహ్వానించారు. కాగా, అక్టోబర్ 17 నుంచి 25 వరకు విజయవాడ కనకదుర్గ ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు నిర్వహించనున్నారు. 9 రోజుల్లో అమ్మవారికి 10 అలంకారాలు చేస్తారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గంటకి 1000 మంది భక్తులను మాత్రమే అమ్మవారి దర్శనానికి అనుమతించనున్నారు. కరోనా నిబంధనలకు అనుగుణంగా 60 సంవత్సరాల లోపు వారిని, 10 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారిని దర్శనానికి అనుమతించంలేదు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటలకు వరకు మాత్రమే అమ్మవారి దర్శనానికి అనుమతి ఇచ్చారు.



***ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారంజకమైన పరిపాలనకు, రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయిరెడ్డి నిబద్ధతకు ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అయిన విశాఖ నుండి మద్దతు తెలిపిన విశాఖ దక్షిణ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ని జగన్ అన్న విద్యా కానుక అనే ప్రభుత్వ కార్యకమంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ***

## టీటీడీ ఈవోగా కేఎస్ జవహర్ రెడ్డి

# బాధ్యతలు స్వీకరణ



అమరావతి: సీనియర్ ఐఏఎస్ అధికారి కేఎస్ జవహర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఈవోగా శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆయన తాడేపల్లిలోని చైర్మన్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలతో పాటు, పలు అంశాల గురించి వారు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఇన్నాళ్లుకు శ్రీవారి సేవ చేసుకునే భాగ్యం దక్కింది. వైద్యారోగ్య శాఖలో నాడు-నేడు కార్యక్రమం కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఈ మహత్తర కార్టక్రమంలో నేను భాగస్వామ్యం కావడం సంతోషాన్ని కలిగిస్తోంది' అన్నారు.

# డంపింగ్‌యార్డ్ లో జిందాల్ వెస్ట్ ప్లాంట్‌ను సందర్శించిన మంత్రి బొత్స



మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి కాపుల్పాడ, డంపింగ్ యార్డ్ దగ్గర లో నిర్మిస్తున్న జిందాల్ వెస్ట్ ప్లాంట్ ను మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జిందాల్ కంపెని లో సందర్శించి ఎప్పటికి లోగా పూర్తి అవుతుందని కంపెని ప్రతినిధులును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 90శాతం పూర్తి అయిందని ఇంకా కొంత మేర మిషనరి ఏర్పాటు చేయాల్సి ఉందని డిసెంబర్ నాటికీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోస్తమని మంత్రి బోత్స తో జిందాల్ కంపెని అధికారులు తెలిపారు, అనంతరం జిందాల్ కంపెనీ అవరణలో మంత్రి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ డా.సృజన, జోనల్ కమిషనర్ బి రాము సిబ్బంది, జిందాల్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రోత్సాహం అపారం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : రాష్ట్రంలో పాఠశాల విద్యా రంగానికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం అపారమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం వర్సిటీ పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను అందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. ప్రతీ వ్యక్తి విద్యావంతుడు కావడం వలన సమాజ ప్రగతి సాధ్యపడుతుందన్నారు.

నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని పూర్తిగా మార్చివేసారన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా పాఠశాలల అభివృద్ధికి నిధులను కేటాయిచి చిన్నారులపై తన అపార అభిమానాన్ని ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా చూపారన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు ప్రతీ స్థాయిలో విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు రాష్ట్రంలో విద్యా వంతుల సంఖ్యను గణనీయంగా పెంచుతాయన్నారు. తద్వారా ప్రతీ కుటుంబం పూర్తిస్థాయిలో ఆర్థిక, సామాజిక పరిణితి సాధించడం వీలవుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వార్డు కార్యదర్శుల మౌలిక వసతుల

# మెరుగుకు కృషి చేయాలి

## - జివియంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : వార్డు సచివాలయ మౌళిక వసతుల(ఎమినిటీ) కార్యదర్శులు క్రమశిక్షణతో పనిచేయాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వార్డు సచివాలయ వ్యవస్థ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఆయన ఆశయ సాధనకోసం మనం ఎంతో కృషిచేయాలన్నారు. ప్రతీ రోజు హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్, డైరీ విధిగా రాయాలన్నారు. ఉద్యోగ విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని కార్యదర్శులను హెచ్చరించారు. మీకు గతంలో శిక్షణా తరగతులు నిర్వహించమని, ముఖ్యంగా ప్రణాళికా బద్ధంగా నిర్ణయాలను తీసుకోవాలన్నారు. పర్మనెంట్ రికార్డులైన పబ్లిక్ ట్యాప్, కంప్లైంట్ రిజిస్టర్, యు.జి.డి. స్టాక్ రిజిస్టర్, క్వాలిటీ మూమెంట్ రిజిస్టర్, బోరవెల్ మెటీరియాల్ రిజిస్టర్ మొదలైనవి తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రతీ రోజు ప్రజలకు ఇచ్చే మంచి నీటిని క్లోరిన్ టెస్ట్ చేయించాలన్నారు. అలాగే కొళాయిలు, వీధిలైట్లు, రోడ్లు, కాలువలు, పార్కులు, ఖాళీ ప్రదేశములు, ప్లే గ్రౌండ్స్, యు.జి.డి.కనక్షన్లు మొదలైన వాటి వివరాలు మీ వద్ద తప్పని సరిగా ఉండాలన్నారు. వార్డు ప్లానింగ్ మ్యాప్‌చలా అవసరం కాబట్టి, మీరు తప్పనిసరిగా దానిపై అవగాహన పెంచుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైన్స్ ఎక్కడ నుండి ఎక్కడకు వెళ్తున్నాయో తెలుసుకోవాలన్నారు. పనులను సకాలములో పూర్తీ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలన్నారు. ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, వార్డు సచివాలయ కార్యదర్శులకు ఒక సంవత్సరం పూర్తీ అయినందున, మీరు ఇంకా విద్యార్థులు కారని, మంచి క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు దగ్గరగా పరిపాలన అందించాలన్నారు. లాక్ డౌన్ లో చాల బాగా పనిచేసారని, నాడు నేడు పనులు చాల వరకు పూర్తీ అయినందున, వాటి రికార్డులను పొందుపరచాలన్నారు. వీధి లైట్లు ఇంకా కంప్లైంట్స్ వస్తున్నందున, ప్రతీ రోజు సాయంత్రం 6 నుండి 10 గంటల వరకు పరిశీలించి సహాయక ఇంజినీరులకు రిపోర్టు చేయాలన్నారు. తదుపరి ప్రయవేక్షక ఇంజినీర్లు అందరూ, శిక్షణా తరగతులపై పలు సూచనలు చేసారు.



ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్లు వినయ కుమార్, ఇంజినీరు వేణుగోపాల్, రాజా రావు, శ్యాంసన్ రాజు, శివ ప్రసాదరాజు, గణేష్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీరులు, వార్డు ఎమినిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా కవయిత్రికి నోబెల్



స్టాక్‌హోం: సాహిత్య రంగంలో ఈ ఏడాది ప్రతిష్టాత్మక నోబెల్ పురస్కారం అమెరికాకు చెందిన కవయిత్రి లూయిస్ గ్లక్‌ను వరించింది. ఈ మేరకు స్వీడన్ అకాడమీ గురువారం ప్రకటించింది. 1943లో న్యూయార్క్‌లో జన్మించిన లూయిస్.. కనెక్టికట్‌లోని యాలే యూనివర్శిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 1968లో ఫస్ట్‌బార్న్ పేరుతో తొలి కవిత రాసిన లూయిస్.. కొద్ది కాలంలో అమెరికా సాహిత్యరంగంలో ప్రముఖ కవయిత్రిగా పేరుగాంచారు. తన కవితలతో ఎంతోమందిని ప్రభావితం చేసిన ఆమె.. ప్రఖ్యాత పులిట్జర్ పురస్కారం, నేషనల్ బుక్ అవార్డ్ వంటి ఎన్నో పురస్కారాలు పొందారు. లూయిస్ రాసిన ది వైల్డ్ ఐరిష్ కవితకు 1993లో పులిట్జర్ అవార్డును అందుకున్నారు. నోబెల్ సాహిత్య పురస్కారాలపై గతంలో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. పురస్కారాల విజేతలను ఎంపిక చేసే స్వీడిష్ అకాడమీలో లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో 2018లో సాహిత్య రంగంలో నోబెల్ ప్రకటనను వాయిదా వేశారు.



***కోవిడ్ -19 నిబంధనల్లో భాగంగా గ్రేటర్ విశాఖ 50వ వార్డు మాధవధార ప్రధాన రహదారిలో కోవిడ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మాస్కులు లేకుండా బయట తిరుగుతున్న వారిని గుర్తించి అపరాధ రుసుము వసూలు చేస్తున్న జివియంసి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, సూపర్వైజర్ చిరంజీవి, సచివాలయం సిబ్బంది***



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com